

4 నుంచి నగరంలో క్రికెట్ క్యాంప్

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు సిటీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో 28వ వార్షిక క్రికెట్ కోచింగ్ క్యాంప్ ఈ నెల 4న ప్రారంభమై మే 31 వరకు జరగనుంది. బెంగళూరు ఇందిరానగర్ డిఫెన్స్ కాలనీ మైదానంలో వివిధ వయసు గ్రూపులకు ఇంటర్ క్యాంప్ టోర్నమెంటు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గలవారు తమ పేర్లను 080-2529 1122 నెంబరుకు ఫోన్‌చేసి నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు క్యాంప్ డైరెక్టర్ ఆర్.రఘునాథగిరి నగరంలో సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ఎమ్మెల్యేగా ఓడి.. లోక్‌సభ బరిలోకి..!

- బీజేపీలో ఐదుగురికి టిక్కెట్లు
- మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న నేతలు

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లో ఒక అడుగు వెనుకపడితే ఐదేళ్ల వ్యవధిలో ఎందరో దూసుకుపోతారు. ఎన్నికల వేళ చెంతనుండేవారు, సన్నిహితులు, బంధువులు కూడా ప్రత్యర్థులవుతుంటారు. రాజకీయాలలో పదవులు లేకుంటే ఎంతటి వారినైనా పట్టించుకునేవారు ఉండరు. అందుకే రాజకీయంగా నిత్యం పదవులలో ఉండాలనే చాలామంది నేతలు కోరుకుంటారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటమి చెందిన ఐదుగురు బీజేపీ నేతలు ప్రస్తుతం లోక్‌సభ అభ్యర్థులుగా మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. రాష్ట్రంలో బీజేపీ - జేడీఎస్ పొత్తు పెట్టుకున్నాయి. జేడీఎస్‌కు మూడు సీట్లు మినహాయించి 24 మంది అభ్యర్థుల పేర్లను బీజేపీ ప్రకటించింది. చిత్రదుర్గ అభ్యర్థిని ఇంకా ఖరారు చేయలేదు. ఇక్కడి నుంచి కేంద్రమంత్రి నారాయణస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆదివారం రాత్రి ప్రకటించిన జాబితాలో ఏకంగా ముగ్గురు ఎమ్మెల్యేలుగా ఓడినవారికి ఎంపీ టిక్కెట్లు వరించాయి.

బెళగావి నుంచి జగదీశ్‌శెట్టర్



జగదీశ్‌శెట్టర్‌కు రాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ నేతగా పేరుంది. ముఖ్యమంత్రి పదవిలోనూ కొనసాగారు. 2023 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అధిష్ఠానం టిక్కెట్ నిరాకరించింది. దీంతో ఆయన పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరి హుబ్బళ్లి-ధార్వాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఇదే స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి మహేశ్ టెంగినకాయి చేతిలో ఓడిపోయారు. సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ పార్టీ ఆయనను ఎమ్మెల్సీ చేసింది. అనూహ్యంగా రెండు నెలలక్రితం కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి మరోసారి బీజేపీలోకి వచ్చారు. ఆయనకు బెళగావి లోక్‌సభ టిక్కెట్ ఖరారు చేశారు. స్థానికుల్లో కొంత వ్యతిరేకత ఉన్నా సర్దుబాటు చేసుకోవాలని సూచిస్తూ ప్రకటించారు.

చిక్కబళ్లాపుర బరిలో సుధాకర్



చిక్కబళ్లాపుర శాసనసభకు రెండుసార్లు కాంగ్రెస్ నుంచి ఎన్నికైన డాక్టర్ సుధాకర్ 2019 ఆపరేషన్ కమల ద్వారా బీజేపీలో చేరారు. ఉప ఎన్నికల్లో బీజేపీ ద్వారా గెలుపొంది వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వ్యవహరించారు. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి, విద్యాసంస్థల అధినేత ప్రదీప్ ఈశ్వర్ చేతిలో ఓడిపోయారు. రాజకీయంగా పదవి కోల్పోయిన సుధాకర్‌కు సొంత ప్రాంతంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే నేరుగా టార్గెట్ చేసేలా నిత్యం వ్యాఖ్యానిస్తున్నారు. రాజకీయంగా పదవి ఉండాలనే ఆలోచనతో డాక్టర్ సుధాకర్ బీజేపీ అభ్యర్థి అయ్యారు.

నిన్నటి స్పీకర్... లోక్‌సభకు పోటీ



ఏబీవీపీ కార్యకర్తగా విద్యార్థి దశలోనే చురుగ్గా వ్యవహరించి బీ.కామ్., ఎల్ఎల్‌బీ, పూర్తి చేసిన విశ్వేశ్వరహెగ్డే కాగేరి రాష్ట్ర రాజకీయాల నుంచి ఢిల్లీవైపు దృష్టి మరల్చారు. 1994లో తొలిసారి అంకోలా నుంచి పోటీ చేసిన ఆయన వరుసగా మూడుసార్లు గెలుపొందారు. ఆ తర్వాత శిరసి నుంచి కూడా మూడుసార్లు విజయం సాధించారు. బీజేపీ ప్రభుత్వంలో శాసనసభ స్పీకర్‌గా వ్యవహరించారు. 2023 ఎన్నికల్లో శిరసి నుంచి ఓడిపోయారు. ఉత్తరకన్నడ లోక్‌సభ సభ్యుడిగా సుదీర్ఘకాలం పాటు కొనసాగి హిందూ ఫైర్‌బ్రాండ్‌గా రాణించిన అనంతకుమార్ హెగ్డే పలు ఆరోపణలు ఎదుర్కోవడంతో అనూహ్యంగా విశ్వేశ్వరహెగ్డే కాగేరి అభ్యర్థి అయ్యారు.

బళ్లారిలో శ్రీరాములు సై

రాష్ట్ర రాజకీయాల్లో రెండు దశాబ్దాలుగా శ్రీరాములు కీలకమైన పదవులు పొందారు. బీజేపీలో కీలకమంత్రిగా వ్యవహరించారు. అంతకుముందు బీఎస్ఆర్ పేరిట రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి ఆ తర్వాత బీజేపీలో విలీనం చేశారు. 2023 శాసనసభ ఎన్నికల్లో బళ్లారి గ్రామీణ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ఇదే స్థానం నుంచి గెలుపొందిన బి.నాగేంద్ర మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం బళ్లారి లోక్‌సభ స్థానానికి అభ్యర్థిని చేశారు. బీజేపీ ప్రకటించాల్సిన జాబితాలో చిత్రదుర్గ పెండింగ్‌లో ఉంది. ఈ స్థానం నుంచి ఇటీవల ఓటమి చెందిన గోవింద కారజోళ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అయితే రెండు మూడు రోజుల తర్వాత పోటీ విషయం ఖరారు కానుంది.



తుమకూరు నుంచి సోమణ్ణ..



రాష్ట్ర రాజకీయాల్లో సోమణ్ణకు ప్రత్యేక స్థానం ఉంది. గోవిందరాజనగర నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వచ్చారు. 2023 శాసనసభ ఎన్నికల వేళ పార్టీ అధిష్ఠానం ఆయన కోరుకున్న సొంత స్థానం నుంచి కాకుండా నియోజకవర్గం మార్చారు. మైసూరు జిల్లా వరుణ, చామరాజనగర నియోజకవర్గాల నుంచి పోటీ చేసేలా సూచించారు. రెండుచోట్ల ఓటమి చెందిన ఆయన ఇటీవల ఆరేడు నెలలుగా పార్టీ అగ్రనేతలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఢిల్లీ పెద్దల మాటలు విని రాజకీయ నిరుద్యోగిని అయ్యానని బహిరంగంగానే విమర్శించారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయనకు తుమకూరు టిక్కెట్ దక్కింది.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర

మోదీ పదేళ్ల పాలనే బీజేపీకి

బ్రహ్మాస్త్రం

- రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ పదేళ్ల పాలనే బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం కానుందని, రాష్ట్రంలో తమ మిత్రకూటమి విజయదుందుభి మోగించనుందని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బీవై విజయేంద్ర ధీమా వ్యక్తం చేశారు. బెంగళూరులో సోమవారం ఆయన బీజేపీ మీడియా, సోషల్ మీడియా విభాగాల రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ప్రారంభించారు. పాజిటివ్ ప్రచారాస్త్రాలతోనే ఎన్నికలను ఎదుర్కొని చారిత్రాత్మక విజయాలను అందుకోబోతున్నట్లు ఆయన చెప్పారు. నిరుపేదలు, రైతులు, మహిళలు, యువత ఇలా నాలుగు వర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా ప్రధాని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ-జేడీఎస్ కూటమికి ప్రచండ విజయం అందించడం ద్వారా కర్ణాటక బీజేపీకి దక్షిణాది మహాద్వారం అనే విషయాన్ని రుజువుచేస్తామన్నారు. బీజేపీ, జేడీఎస్ కార్యకర్తలు కలసికట్టుగా పనిచేస్తే మొత్తం 28 నియోజకవర్గాల్లోనూ విజయభేరీ మోగించడం పెద్ద కష్టమేమీ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా బీజేపీ గాలులు బలంగా వీస్తున్నాయని, ప్రజలు మరోసారి మోదీకి పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ప్రతిపక్షాల విషప్రచారం, కుట్రల నేపథ్యంలో ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మొత్తం 58వేల బూత్‌లలోనూ కూటమి అభ్యర్థులు ఆధిపత్యం సాధించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీటీ రవి, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రాజీవ్, రాష్ట్ర మీడియా కన్వీనర్ కరుణాకర ఖాసలె తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ : మంగళవారం సాయంత్రం 6:33
సెహరి : బుధవారం ఉదయం 05:05



ఆదిశేషుడిపై నారసింహుడు

ఆదిశేషుడిపై వైకుంఠవాసుడు

- దేవేరుల సమేతుడై శ్రీవారి దర్శనం
- పులకించిన భక్తజనం

కదిరి, మార్చి 25: శ్రీఖాద్రీశుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీవారు.. ఆదిశేషుడిపై విహరించారు. ఉత్సవాల్లో తొలిసారిగా శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు కూడా శేషవాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్యపూజ, హోమం అనంతరం యాగశాల నుంచి బయలుదేరిన శ్రీవారు తిరువీధుల్లో విహరించారు. సంధ్యాసమయంలో దేవేరుల సమేతుడై స్వామివారు.. ఆదిశేషుడిపై దర్శనమిచ్చారు. పాలసంద్రాన ఆదిశేషుడిపై పవళించడం శ్రీమహావిష్ణువుకు ప్రీతిపాత్రం. శ్రీమహావిష్ణు దశావతారాల్లో ఒక్కటైన నారసింహుడు ఆదిశేషుడిని కోరి.. వాహనంగా మార్చుకున్నారని భక్తులు చెబుతారు. ఈ ఉత్సవానికి ఎనలేని ప్రాధాన్యత ఉంది. పక్షం రోజులపాటు సాగే అన్ని ఉత్సవాల్లోనూ నారసింహుడు మాత్రమే దర్శనమిస్తారు. శేషవాహనంపై మాత్రమే అమ్మవార్ల సమేతుడిగా మాడవీధుల్లో విహరిస్తారు. ఈ ఉత్సవానికి తనకల్లు మండంలోని కొక్కంటి జ్యోతి రావడం ఆనవాయితీ.

నేడు సూర్య, చంద్రప్రభ వాహన సేవలు

శ్రీవారి బ్రహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు సూర్య, చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం వేళ సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై తిరువీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు.



స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

'గాలి' రాకతో కమలంలో జోష్


- ఏకమైన పాత మిత్రులు
- తిరిగి రావడం సంతోషకరం : శ్రీరాములు, సోమశేఖర్‌రెడ్డి

బళ్లారి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, కల్యాణ రాజ్య ప్రగతి పక్ష అధ్యక్షుడు గాలి జనార్దన్‌రెడ్డి తిరిగి భారతీయ జనతాపార్టీలో చేరిపోవడంతో కమలనాథుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. సోమవారం ఆయన అనుచరులతో కలిసి బెంగళూరులో బీజేపీ రాష్ట్ర ముఖ్యనేతల ఆధ్వర్యంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. ఈ రాజకీయ పరిణామం ప్రత్యేకించి కల్యాణ కర్ణాటక జిల్లాల్లో కొంత బీజేపీకి అనుకూలంగా ఉంటుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. గాలి జనార్దన్‌రెడ్డి చేరడంతో తన మిత్రుడు, ఎంపీ అభ్యర్థి శ్రీరాములు, ఆయన సోదరుడు, బళ్లారి మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఆయన చేరడం మంచి పరిణామమని పేర్కొన్నారు. బెంగళూరులో గాలితో పాటు ఆయన వర్గీయులు మున్నాబాయ్, దమ్మూరు శేఖర్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బళ్లారి, గంగావతి, సిరుగుప్ప, సండూరు నియోజక వర్గాల్లో గత ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసి ఓడిన వారంతా బీజేపీలో చేరారు. రాజకీయంగా గాలి జనార్దనరెడ్డికి ప్రత్యేక స్థానం ఉంది. ఆయన తనకు కావాలనుకున్న వాటి కోసం ఎంతకైనా తెగిస్తారనే పేరు ఉంది. గాలి జనార్దనరెడ్డి, శ్రీరాములు, గాలి సోమశేఖర్‌రెడ్డి, పక్కీరప్ప తదితరులు కలిసి బీజేపీకి ఒక ఊపు తెచ్చారు. 2008 నుంచి ఇక్కడ బీజేపీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేశారు. రాజకీయ పరిస్థితుల కారణంగా ఆయన ఆ పార్టీకి దూరమయ్యారు. ఇంత కాలం తాను పెంచిన మనుషులే తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని కొన్ని బహిరంగ సభల్లో విమర్శించారు. మాజీ మంత్రి శ్రీరాములు, తన సోదరుడు గాలి సోమశేఖర్‌రెడ్డిపై గాలి జనార్దన్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబం బహిరంగా విమర్శించింది. ఎమ్మెల్యే ఎన్నికల్లో కేఆర్‌పీపీ తరఫున గాలి జనార్దన్‌రెడ్డి సతీమణి గాలి లక్ష్మీఅరుణపై సోమశేఖర్‌రెడ్డి పోటీకి దిగాల్సిన పరిస్థితి వచ్చింది. ఇద్దరి మధ్యలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో అందరూ కలిసి ప్రచారం చేస్తే పార్టీకి పూర్వ వైభవం వస్తుందనే నమ్మకంతో బీజేపీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బళ్లారి, రాయచూరు, కొప్పళ జిల్లాల్లో అభ్యర్థుల విజయానికి గాలి జనార్దనరెడ్డి తన పాత పాచికలు వేస్తారని, వారి గెలుపు సులభం అవుతుందని అంచనా వేస్తున్నారు. మొత్తం మీద గాలి జనార్దనరెడ్డి వర్గం తిరిగి బీజేపీలో చేరడంతో కమలంలో జోష్ వచ్చింది.



గాలి జనార్దన్‌రెడ్డితో కలిసి బీజేపీలో చేరిన ముస్లిం నాయకుడు మున్నాబాయ్

వైభవంగా దొడ్డ బసవేశ్వర స్వామి రథోత్సవం



ప్రత్యేకాలంకరణలో దొడ్డ బసవేశ్వరస్వామి


కంప్లి, మార్చి 25 : ప్రసిద్ధి గాంచిన కురుగోడు దొడ్డ బసవేశ్వరస్వామి రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, లలితసహస్రనామాలు, ఒడి నింపే కార్యక్రమం, స్వామివారికి జలాభిషేకం, బిల్వార్చన తదితర పూజలు చేశారు. ఉదయం పల్లకి సేవ నిర్వహించారు. కెరికేరి, ముష్టిగట్టి సోమలాపురం గ్రామాల నుంచి భారీఎత్తున భక్తులు రావడంతో సాయంత్రం ఆలయం వద్ద నుంచి ఎదురుబసవన్న కట్ట వరకు రథాన్ని ఊరేగించారు. బళ్లారి జిల్లాతో పాటు కొప్పళ, రాయచూరు, చిత్రదుర్గ, కర్నూలు, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి కూడా భారీఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి, దొడ్డ బసవేశ్వరస్వామికి పూలు, పండ్లతో మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.



నీలమ్మ దేవి

భారీ భక్తజన సందోహం నడుమ ఊరేగుతున్న రథం





తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1,581.64	1,590.78
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	0	1,635
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	844	8,653
సామర్థ్యం (టీఎంసీలు)	5.32	11.70

కుడితినిలో తీవ్రమైన తాగునీటి సమస్య

● అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న నేతలు

కంప్లి, మార్చి 25 : అధికారుల నిర్లక్ష్యంతోనే కుడితిని పట్టణంలోని వార్డుల్లో నీటి సమస్య ఏర్పడిందని పట్టణ మాజీ పంచాయతీ అధ్యక్షుడు రాజశేఖర్ ఒక ప్రకటనలో విమర్శించారు. రెండవ వార్డులో నీటి సమస్య వుండటం వల్ల సుమారు నెల రోజుల క్రితమే బోరు వేయించామని, కానీ 30 రోజులవుతున్నా ఇంతవరకు పైపులైన్‌కు సప్లై ఇవ్వకపోవడంతో చేసిన పనులు వృథాగా మారాయన్నారు. ఎన్నిసార్లు అధికారులకు తెలిపినా పైపులైన్ కనెక్షన్ ఇస్తామని తెలుపుతున్నారే తప్ప చేయడం లేదన్నారు. తామే ఈ రోజు నీటి సమస్య వుండటంతో ఒక ట్యాంకర్‌నీటిని రూ. 900లకు కొనుగోలు చేసి ట్యాంకర్ ద్వారా నీటిని సప్లై చేపట్టుకున్నామన్నారు. ప్రతి వార్డులో నీటి సమస్య ఏర్పడిందని, దీనికి తోడు పట్టణ పంచాయతీలో నీటి సమస్య ఏర్పడుతోందని వచ్చిన ముఖ్య అధికారిని ఎన్నికలు, పదవ తరగతి పరీక్షల విధులకు వేయడంతో మరింత సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. జిల్లా అధికారులు నీటిసమస్యను దృష్టిలో వుంచుకుని ఇక్కడే ముఖ్య అధికారిని నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తమ హయాంలో ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా చేపట్టామన్నారు. అధికారుల పాలన వుండటం వలన సమస్యలు రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు ఎన్నోసార్లు ఫిర్యాదు చేశామని, వారికి మనవిపత్రాలు కల్పించామే గానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదన్నారు. కుడితిని ప్రజలను దృష్టిలో వుంచుకుని పట్టణంలో వేసిన బోర్లకు పైపులైన్ కనెక్షన్ కల్పించి కొద్దివరకు నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.



ట్యాంకర్ ద్వారా నీటిని తీసుకుంటున్న దృశ్యం


పైపులైన్ లేక వృథా అవుతున్న నీరు


సమావేశంలో పాల్గొన్న దళారులు, వ్యాపారులు

నేటి నుంచి ఏపీఎంసీలో యథావిధిగా కొనుగోళ్లు

బళ్లారి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు బళ్లారి వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ కమిటీ(ఏపీఎంసీ)లో మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. సోమవారం ఏపీఎంసీ కార్యదర్శి ఆధ్వర్యంలో దళారులు, వ్యాపారుల సంఘం మధ్య జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఓవ్యాపారి దళారుల ద్వారా రైతుల నుంచి రూ.3కోట్లు విలువైన వేరుశనగ కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా పరారైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీఎంసీలో మార్చి 20 నుంచి వ్యాపారాలు నిలిచిపోయాయి దీంతో పాటు దళారులకు మూడు నెలల పాటు బకాయి ఉన్న రూ. 8కోట్లను వ్యాపారులు చెల్లించాలని బ్రోకర్ల సంఘం డిమాండ్ చేసింది. ఈ వివాదం పరిష్కారానికి ఏపీఎంసీ కార్యాలయ హాల్లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఇకనుంచి సరుకు కొనుగోలు చేసిన రోజే నగదు చెల్లించాలని వ్యాపారుల సంఘం కూడా అంగీకరించింది. కొందరు కార్మికులకు, అలాగే కొందరు ట్రేడర్లకు బకాయిలు ఉన్నాయని, అలాంటి కంపెనీలకు సంబంధించి ఆస్తులను జప్తు చేయాలని ఏపీఎంసీ కార్యదర్శి ఫిర్యాదు చేశామన్నారు. ఎట్టకేలకు ఏపీఎంసీ మార్కెట్ యార్డులో జరిగిన సంఘటన పై గత 5 రోజుల నుంచి వ్యాపార లావాదేవీలు నిలిపివేశారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్


పరీక్ష కేంద్రంలో డీసీ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి సిటీ, మార్చి 25: జిల్లావ్యాప్తంగా సోమవారం నుంచి ఎస్‌ఎస్‌ఎల్‌సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా యంత్రాంగం పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం తాలూకాలోని మోకా గ్రామంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జిల్లా పంచాయతీ సీఈఓ రాహుల్ శరణప్ప పరిశీలించారు. వేసవి కారణంగా ఎండలు మండిపోతున్నాయని, విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులకు డీసీ శుభాకాంక్షలు తెలిపారు. జాగ్రత్తగా పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ఈసందర్భంగా విద్యాశాఖ అధికారులు, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

28న బళ్లారి మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక

బళ్లారి సిటీ,మార్చి 25: బళ్లారి కార్పోరేషన్ 23వ మేయర్,డిప్యూటీ మేయర్ ఎన్నిక ఈనెల 28న జరగనుంది. మేయర్ పదవి జనరల్ కేటగిరీకి, డిప్యూటీ మేయర్ పదవి బీసీ(ఏ) మహిళలకు రిజర్వ్ చేయబడింది. కలుబుర్గి డివిజన్ ప్రాంతీయ కమిషనర్ అధ్యక్షతన 28న ఎన్నికలు జరగనున్నాయి. ఆ రోజు ఉదయం 10-30గంటల వరకు నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు అవకాశం ఉంటుంది. నామినేషన్ పత్రాల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం 12-30గంటలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. దీని తర్వాత డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీ సభ్యుల పదవులకు కూడా ఎన్నికలు జరగనున్నాయి. 39 మంది సభ్యులున్న సభలో ప్రస్తుతం కాంగ్రెస్‌కు 21 మంది, బీజేపీకి 13మంది సభ్యులున్నారు. పార్టీయేతర సభ్యులుగా ఎన్నికైన 5మంది కూడా కాంగ్రెస్‌లో చేరడడంతో బలం 26 కి చేరుకుంది. దీనికి తోడు కార్పోరేషన్ కౌన్సిలర్ భరత్‌రెడ్డి, మంత్రి బి.నాగేంద్ర, లోక్‌సభ సభ్యుడు దేవేంద్రప్ప, రాజ్యసభ సభ్యుడు సయ్యద్ నాసీర్ హుసేన్, పరిషత్ బీజేపీ సభ్యుడు సతీశ్ ఓటు వేయనున్నారు. యేమర్ పదవికి ముగ్గురు ఆశావహులు నందీశ్, గాదెప్ప, ప్రభంజన్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.


మహనగర పాలికె కార్యాలయం

ఎన్నికల బరిలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా

బళ్లారి సిటీ, మార్చి 25: లోక్‌సభ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పోటీ చేస్తుందని దళిత సంఘర్ష సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆపార్టీ రాష్ట్రనాయకుడు ఎన్.మూర్తి తెలిపారు. సోమవారం నగరంలోని రాజ్‌కుమార్ రోడ్డులోని కన్నడ సాహిత్యపరిషత్ హాల్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ స్థాపించిన ఆర్‌పీఐ (భారత్) పార్టీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష పార్టీగా పనిచేసిందన్నారు. కేంద్రంలో ఏపార్టీ అధికారంలోకి వచ్చినా రాజ్యాంగాన్ని సరిదిద్దడం సాధ్యం కాలేదు. రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయడం, బడుగుల సంరక్షణే తమ ధ్యేయ మన్నారు. డీఎస్‌ఎస్ జిల్లాధ్యక్షులు దానప్ప గుత్తేదార్, కార్యదర్శి కొండయ్య, సిరుగుప్ప తాలూకా అధ్యక్షులు యల్లప్ప, నాగలింగప్ప, కరుగోడు తాలూకా అధ్యక్షులు ఈరణ్ణ, బళ్లారి నగరాధ్యక్షులు రాజు, మను,ఈశ్వర్,మనోహర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మూర్తి తదితరులు

రాయచూరు బీజేపీ అభ్యర్థిగా రాజా అమరేశ్వర్ నాయక్

● ఐదో జాబితాలో చోటు కల్పించిన అధిష్టానం



రాయచూరు, మార్చి 25 : రాయచూరు లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజా అమరేశ్వర్ నాయక్ పేరు ఖరారైంది. సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాజా అమరేశ్వర్ నాయక్‌కు రెండవ సారి పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తు పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. బీజేపీ కేంద్ర కార్యవర్గం విడుదల చేసిన ఐదవ జాబితాలో రాజా అమరేశ్వర్ నాయక్ పేరు ఖరారు కావడంతో పార్టీ శ్రేణుల్లో ఒక్కసారిగా ఉత్సాహం నెలకొంది. ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ లు నేరుగా తలపడుతున్న రాయచూరు స్థానంలో సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాజా అమరేశ్వర్ నాయక్‌తో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జీ కుమార్ నాయక్ తలపడనున్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

సిరుగుప్ప : రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈద్ మిలాద్ కమిటీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో సౌదాగర్ మసీదులో ఏర్పాటు చేసిన ఈ విందులో పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ సమద్ నిజామీ ముస్లిం గురువులు మాట్లాడుతూ రంజాన్ మాసం నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహించి రోజుకు ఐదుసార్లు నమాజ్ చేయాల న్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ నౌషద్ అలీ, ఇబ్రహీమ్, అండే హుస్సేన్ సాబ్, సౌదాగర్ మసీదు కమిటీ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అనంత టెకీ దుర్మరణం

దొమ్మసంద్ర, మార్చి 25: అనంతపురం నగరానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జయం మణికంఠ (24) బెంగళూరులోని సర్జాపుర రోడ్డులో జరిగిన ప్రమాదంలో దుర్మరణం చెందాడు. సర్జాపుర రోడ్డులోని డిమార్ట్ సమీపాన ఆదివారం ద్విచక్రవాహనంలో వెళ్తుండగా వేగంగా దూసుకొచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో మణికంఠ తీవ్రరక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందాడు. అతడు బెంగళూరులోని ఎంయూ సిగ్మా కంపెనీలో పనిచేస్తుండేవాడు. అత్తిబెలె ఆక్స్‌ఫర్డ్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సర్జాపుర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని సర్జాపుర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ తెలిపారు. స్పీడ్ బ్రేకర్ వద్ద ప్రమాదం జరిగిందని, సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని వివరించారు. మణికంఠ తండ్రి జయం కృష్ణమోహన్ ఆంధ్రజ్యోతి అనంతపురం యూనిట్‌లో పనిచేస్తున్నారు. కృష్ణమోహన్, అరుణ దంపతులకు మణికంఠ ఏకైక సంతానం. చేతికి వచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. వారి కుటుంబ సభ్యులను ఆంధ్రజ్యోతి సిబ్బంది పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం మణికంఠ అంత్యక్రియలు పూర్తిచేశారు.


మణికంఠ (ఫైల్)


మణికంఠ ప్రయాణించిన బైక్

హోసూరు జోన్

తొలిరోజు ఉత్సాహంగా నామినేషన్లు

హోసూరు, మార్చి 25: లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన తొలి పర్వమైన నామినేషన్ల సమర్పణ సోమవారం ప్రారంభమైంది. తొలి విడతలో ఏప్రిల్ 19న తమిళనాడులో పోలింగ్ జరగనుంది. కృష్ణగిరి కలెక్టర్ కార్యాలయంలో తొలిరోజు సోమవారం పలు పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్‌లను సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపినాథ్ తమ కుటుంబంతో వెళ్లి హోసూరులో చంద్రచూడేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న అనంతరం నామినేషన్ సమర్పించారు. అదే విధంగా అన్నాడీఎంకే అభ్యర్థి జయప్రకాశ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థి నరసింహన్ కూడా సోమవారం రోజే నామినేషన్ దాఖలు చేశారు. కాగా అనూహ్యంగా తెరపైకి వచ్చిన గంధపుకొయ్యల స్మగ్లర్ వీరప్పన్ కుమార్తె విద్యారాణి నాం తమిళ్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. తక్కువ సమయంలోనే ప్రచారం పూర్తి చేయాల్సి ఉండడంతో హోరాహోరీ ఉండవచ్చునని భావిస్తున్నారు.


నామినేషన్ సమర్పిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గోపినాథ్


అన్నాడీఎంకే అభ్యర్థి జయప్రకాశ్


విద్యారాణి వీరప్పన్


బీజేపీ అభ్యర్థి నరసింహన్


రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు, భక్తులు

ఘనంగా చంద్రచూడేశ్వరస్వామి రథోత్సవం

హోసూరు మార్చి 25: కృష్ణగిరి జిల్లా ప్రసిద్ధి చెందిన హోసూరు నగరంలోని చంద్రచూడేశ్వర ఆలయ వార్షిక ఉత్సవాలలో ప్రముఖమైన బ్రహ్మ రథోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. మరగతాంబిక సమేత చంద్రచూడేశ్వర స్వామికి సోమవారం విశేషపూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను రథంపై కొలువుదీర్చారు. హోసూరు తేరుపేటల్లోని శ్రీ కల్యాణ చూడేశ్వర ఆలయంలో వారంరోజులుగా ప్రతిరోజూ ఒక్కో వాహనంపై స్వామివారు ఊరేగుతున్నారు. ఉత్సవాల ప్రధాన ఘట్టం సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. 60 అడుగుల ఎత్తు కల్గిన అలంకరించిన రథంపై స్వామివారిని ఊరేగించారు. వేలసంఖ్యలో పాల్గొన్న భక్తాదులకు తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదానం నిర్వహించారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే వై ప్రకాశ్, మేయర్ సత్య, మాజీ ఎమ్మెల్యే గోపినాథ్, డిప్యూటీ మేయర్ ఆనందయ్య, రాష్ట్ర మైనారిటీల సంక్షేమ హక్కుల విభాగం ఉప కార్యదర్శి విజయ్ కుమార్, రాష్ట్ర యువజన బృందం ఉప కార్యదర్శి శ్రీనివాసన్, నగర ఆరోగ్య కమిటీ చైర్మెన్ మాదేశ్వరన్, పన్నుల సమితి చైర్మెన్ చెన్నీరప్ప, నిర్వాహకులు మైనార్టీల ఇక్రమ్ అహ్మద్, రాజు, సుమన్, గజేంద్రన్, బానుటూల్స్ శరవణన్, బీజేపి అధ్యక్షుడు నాగరాజ్, శక్తివేల్, శ్రీనివాసన్, సుందర్ పాల్గొన్నారు. ఉత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ తంగదురై, సబ్ కలెక్టర్ ప్రియాంక, డీఎస్పీ బాబుప్రసాంత్, కమీషనర్ స్నేహా తదితరులు పర్యవేక్షించారు.

సుబ్రహ్మణ్యస్వామికి విశేషపూజలు

హోసూరు (సిఫ్‌కాట్) మార్చి 25: హోసూరు పెరియార్ నగర్ రైల్వేస్టేషన్ రోడ్డులోని వేల్ మురుగన్ ఆలయంలో రథోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం క్షీరాభిషేకం, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. పంచామృతాభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మహిళలు బిందెలతో పాలను తెచ్చారు. అభిషేకం చేయడం ద్వారా మొక్కులు తీర్చుకున్నారు. వల్లీ దేవసేనల సుబ్రమణ్యస్వామి తిరుకల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో సాగింది. తీర్థప్రసాదాల అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు.


అలంకరణలో సుబ్రహ్మణ్య స్వామి

రూ.1.50 లక్షల నగదు స్వాధీనం

హోసూరు, మార్చి 25: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తగిన రికార్డులు లేకుండా నగదు, ఇతర విలువైన వస్తువులను తరలించరాదు. హోసూరు సమీపంలోని పూనపల్లి చెక్‌పోస్టు వద్ద తనిఖీల వేళ మిని లారీలో రూ.1.5 లక్షలు నగదు గుర్తించారు. సరైన రికార్డులు లేని కారణంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ నగదు స్వాధీనం చేసుకున్నారు. సదరు నగదును సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అప్పగించారు. కాగా ఇంటి నిర్మాణానికి నగదు తీసుకెళ్తున్నట్టు తెలుస్తోంది.


సబ్ కలెక్టర్‌కు నగదు అప్పగింత

అందరి సహకారంతోనే మెదడు వాపు నియంత్రణ

● జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ అధికారి డాక్టర్ రమేశ్‌బాబు


మాట్లాడుతున్న కుటుంబ సంక్షేమ అధికారి రమేశ్‌బాబు

బళ్లారి సిటీ, మార్చి 25: మెదడువాపు జ్వరాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కుటుంబ ఆరోగ్య అధికారి డా.రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. నగరంలోని విజయనగర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, జిల్లాఆసుత్రి, జిల్లాపంచాయితీ, జిల్లా ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒక రోజు స్పెషలిస్టుల వైద్యుల కోసం ఏర్పాటు చేసిన ఒకరోజు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్యూలెక్స్ దోమ కారణంగా మెదడువ్యాపి వ్యాపి స్తోందని, దోమలను అరికడితే వ్యాధిని సంపూర్ణంగా నివారిం చవచ్చన్నారు. పిల్లలకు తీవ్ర జ్వరం, తలనొప్పి, మెడ బిగుసుకుపోవడం, కళ్లు తిరగడం, వణుకు, చురుకుదనం లోపించడంవంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాకమ్యూనికేబుల్ డిసీజ్ కంట్రోల్ ఆఫీసర్ డా.అబ్దుల్లా మాట్లాడుతూ ఈ వ్యాధిబారిన పడిన పిల్లల్లో నరాల బలహీనత, మెంటల్ రిటార్డేషన్ వస్తుందన్నారు. తల్లిదండ్రులుతమ పిల్లలకు రెండు సార్లు అంటే 9, 18 నెల వయస్సులో తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. విమ్స్ బాలల విభాగ అధిపతి డా.విశ్వనాథ్, జిల్లాసర్జన్ డాక్టర్ బసారెడ్డి, మలేరియా నిర్మూలన కార్యక్రమాలపై జాతీయ సలహా కమిటీ సభ్యుడు రవికుమార్, విమ్స్‌కు చెందిన శిశువైద్యుడు గురనాథ్, జిల్లాఆరోగ్య విద్యాశాఖాధికారి ఈశ్వర్ దానప్పనవర్, ఎంటమాలజిస్ట్ నంద , ప్రతాప్, ఇతర నిపుణులైన వైద్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాదయాత్ర

కంప్లి, మార్చి 25: ఎమ్మెల్యే జేఎన్ గణేష్ కురుగోడు దొడ్డ బసవేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా కంప్లి నుంచి కురుగోడుకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు ప్రశాంతమైన జీవితం, సకాలంలో వర్షాలు కురిసేందుకు, సమృద్ధిగా పంటలు పండేందుకు, లోకకళ్యాణార్థం పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. బసవేశ్వరాలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుగోడు వరకు 30 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు.


పాదయాత్రలో ఎమ్మెల్యే జేఎన్ గణేష్

బాలికకు ఆర్థిక సాయం

రాయచూరు, మార్చి 25: నగరంలోని హాజి కాలనీలో పందుల దాడిలో గాయపడిన బాలికకు కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఉస్మాన్ ఆర్థిక సహాయం అందజేశారు. గాయపడిన బాలిక రిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతుండగా సోమవారం ఆస్పత్రికి వెళ్లి బాలికను పరమర్శించిన ఆయన వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేసి మెరుగైన చికిత్సనందించాలని వైద్యులను కోరారు.

ఉత్సాహంగా హోలీ

బళ్లారి సిటీ,మార్చి 25: జిల్లా వ్యాప్తంగా హోలీ పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు. సోమవారం విజయనగర జిల్లా హొసపేట బల్డోటా పార్కులో పతంజలి పరివార్ రంగుల పూలతో హోలీని సంబరంగా జరుపుకున్నారు. పతంజలి యోగా కమిటీ సౌత్ ఇండియా హెడ్ భవర్‌లాల్ ఆర్య ఆధ్వర్యంలో జరిగిన ఈ విశిష్ట కార్యక్రమానికి పతంజలి కుటుంబానికి చెందిన వేలాది మంది పూల రేకులు, రంగులు చల్లుకుని జరుపుకున్నారు. రసాయన రంగులకు బదులుగా సహజ రంగులు వాడి సంబరాలు చల్లుకున్నారు. హొసపేట ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచిందని భవర్‌లాల్ ఆర్య అన్నారు. ఈసందర్భంగా పతంజలి యోగా సమితి విజయనగరం జిల్లా ఇన్‌చార్జి డా.హల్లికేరి, బళ్లారి ఇన్‌ఛార్జి రాజేశ్ కర్వా, యంగ్ ఇండియా రాష్ట్ర ఇంచార్జి కిరణ్‌కుమార్, యోగా అబ్యాసకులు బాలచంద్రశర్మ, శ్రీనివాసరావు, మంగళమ్మ, డాక్టర్ మల్లికార్జున, శివమూర్తి,అశోక్ చిత్రాగర్, అనంతజోషి, వివిధ యోగా కేంద్రాల కండక్టర్లు రంగులు చల్లుకుని సంబరాలు జరుపుకున్నారు.


హోలీ సంబరాల్లో పతంజలి సభ్యులు

ఘనంగా కైవార తాతయ్య జయంతి

బళ్లారి సిటీ, మార్చి 25: నగరంలోని రాజ్‌కుమార్ రోడ్డుసాంస్కృతిక శాఖ భవన్‌లో యోగినారాయణ యతీంద్ర (కైవార తాతయ్య) జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని సరళంగా నిర్వహించామని సాంస్కృతిక శాఖ సహాయ సంచాలకులు బి.నాగరాజు తెలిపారు. యోగినారాయణ యతీంద్రుల చిత్రపటానికి పూలమాలలు వేసిన ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ కారణంగా కన్నడ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వేడుకలను సరళంగా నిర్వహించామన్నారు. తహసీల్దార్ గురురాజ్, కన్నడ సాంస్కృతిక సిబ్బంది, సంఘం నాయకులు రమేశ్‌బుజ్జి పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

సిరుగుప్ప, మార్చి 25 : ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి హక్కు అని నగరసభ కమిషనర్ గురుప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం సిరుగుప్ప నగరసభ ఆధ్వర్యంలో హైస్కూలు మైదానం నుంచి నగరసభ కార్యాలయం వరకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో అవగాహన జాగృతి ర్యాలీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ర్యాలీలో నగరసభ సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాలమ్...

దివాకర్ల తిరుపతి శాస్త్రి (జయంతి)




తిరుపతి వేంకటకవులుగా పేరొం దిన వారిలో ఒకరైన దివాకర్ల తిరు పతి శాస్త్రి 1872 మార్చి 26న పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతలో జన్మించారు. తండ్రి వెంక టావధాని కూడా గొప్ప వేద పండి తుడు, సూర్యోపాసకుడు. తెలుగు సాహిత్యంలో చెళ్ళ పిళ్ళ వేంకటశాస్త్రి, దివాకర్ల తిరుపతి శాస్త్రిలు తిరుపతి వేంకటకవులుగా, జంట కవులుగా ప్రసిద్ధి చెందారు. వీరిద్దరూ ఇంచుమించు వంద సం స్కృత, తెలుగు గ్రం థాలు, నాటకాలు, అనువాదాలు రాశారు. అవధానాల్లో వీరి పాండిత్యం, ప్రతిభ, చమ త్కార చాతుర్యం ఎంతో ప్రసిద్ధి చెందారు. పాండవ ఉద్యోగ విజయములు అనే నాటకంలోని పద్యాలు తెలుగునాట ఊరూరా పండిత, పామరుల నోట మారు మోగాయి. 1920 నవంబరులో దివాకర్ల తిరుపతి శాస్త్రి మరణించారు.

సామవేదం జానకిరామ శర్మ (జయంతి)



సామవేదం జానకిరామ శర్మ 1932 మార్చి 26న పశ్చిమ గోదావరి జిల్లాలో జన్మించారు. తెలుగు, సంస్కృత భాషలలో పండితుడు, సాహితీవేత్త, కవి. రంగరాయ మెడికల్ కళాశాల, పీఆర్ కళాశాలల్లో ఆంగ్ల విభా గాధిపతిగా వ్యవహరించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో కీలక ప్రసంగాలు చేశారు. కథలు, చిన్న కథలు, పుస్తకాలు రచించారు. ఆయన రచించిన 'పాశాని' నాటకం ఆకాశవాణిలో ప్రసారమైంది. దేశి రాజు రామచంద్రరావు మెమోరియల్ అవార్డు, జ్యేష్ఠ లిటరసీ అవార్డు, ఇతర పురస్కారాలు అందుకున్నారు. 2011 డిసెంబరులో కన్నుమూశారు.

అవధూత బాబా శివానంద (పుట్టినరోజు)



అవధూత శివానంద జీ 1955 మార్చి 26న ఢిల్లీలో జన్మించి రాజస్థాన్‌లో పెరిగారు. స్వామి జగన్నాథ్ బోధనలతో ధ్యానం వైపు దృష్టి సారించారు. శివ యోగ్ సంస్థను స్థాపించి ఆధ్యా త్మిక కార్యక్రమాలను, ధ్యా నాన్ని విస్తృతం చేశారు. ఢిల్లీ, లఖ్‌నవ్, కార్జత్‌లలో 3 ఆశ్ర మాలు ఏర్పాటు చేశారు. సంస్థ 2000 సంవత్సరం నుంచి 30 దేశాలలో వెయ్యికిపైగా ప్రాంతాలలో సేవ లందిస్తోంది. ఆధ్యాత్మిక సదస్సులు నిర్వహిస్తున్నారు. సిద్ధ హీలింగ్ అమలు, సామాజిక సేవలకు గాను డీవై పాటిల్ యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

లారీ పేజ్ (పుట్టినరోజు)



ఇంటర్నెట్ దిగ్గజం 'గూగుల్ సహ సంస్థాపకులలో ఒకరైన లారెన్స్ ఎడ్వర్డ్ పేజ్ 1973 మార్చి 26న జన్మించారు. అమె రికన్ కంప్యూటర్ సైంటిస్ట్, ఇం టర్నెట్ ఎంటర్‌ప్రెన్యూర్. అల్ఫా బెట్ బోర్డ్ సభ్యుడు, కంట్రోలింగ్ షేర్ హోల్డర్. టెస్లా మోటార్స్ పెట్టుబడిదారుడు. గూ గుల్ సంస్థ ఉద్యోగుల ఓటింగ్ ప్రకారం మోస్ట్ పాపు లర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా గుర్తింపు పొందారు. గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఫోర్బ్స్ జాబితా ప్రకారం ప్రపంచ సంపన్నులలో 2024లో 9వ వ్యక్తిగా నిలిచారు.

అత్తను హతమార్చిన అల్లుడు



రామలక్ష్మమ్మ (ఫైల్)



నిందితుడు ప్యాటప్ప

చింతామణి, మార్చి 25: చిన్న విషయానికి గొడవపడుతూ భార్యను వేధించే వ్యక్తిని అడ్డు కునేందుకు ప్రయత్నించిన అత్తను అల్లుడు హతమార్చిన సంఘటన తాలూకాలోని బట్ల హళ్ళి పోలీస్ స్టేషన్ పరిధిలోని వంగిమాళ గ్రామంలో చోటు ఆది వారం మధ్యాహ్నం చోటు చేసు కుంది. నారెప్ప భార్య రామ లక్ష్మమ్మ (55) మృతురాలిగా గుర్తిం చారు. ఆమె మూడో అల్లుడు ప్యాటప్ప అలి యాస్ కిట్టప్ప (35) నిందితుడు. వివరాలిలా. సమీపంలోని బొమ్మే పల్లిలో మంజునాథ్ వద్ద జేసీబీ ఆపరేటర్‌గా ప్యాటప్ప పనిచేసేవాడు. గొర్రెలు మేపేం దుకు వెళ్లే శోభాను పదేళ్లక్రితం ప్రేమించి పెళ్లి చేసు కున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆరు నెలల క్రితం నారెప్ప మృతి చెందాడు. కొంతకాలంగా శోభా, ప్యాటప్పలు వంగిమాళ గ్రామంలో ఉంటున్నారు. ఇటీ వల కొన్ని రోజులుగా ప్యాటప్ప పనికి వెళ్లకుండా మద్యం తాగి గడుపుతూ ఉండేవాడు. ఆదివారం మధ్యాహ్నం మద్యం మత్తులో భార్యపై దాడికి యత్నించాడు. గమ నించిన అత్త అడ్డుకోబోయింది. దండుకట్టెతో రామ లక్ష్మమ్మపై మోదడంతో ఆమె మృత్యువాత చెందింది. ఆమె కుమారుడు శ్రీనాథ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గొడవకు పొరుగింటివారు శ్రీనివాస్, శిల్పా, వైభవ్‌లు కూడా కార ణమని ఆమె కుమార్తె శోభా ఆరోపించింది. చింతామణి ఉప విభాగం డీఎస్పీ మురళీధర్, కెంచార్లహళ్ళి సీఐ వెంకటరవణప్ప తదితరులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పరారీలో ఉన్న ప్యాటప్ప , ఇతరులకోసం గాలింపులు చేపట్టారు.

కైవార తాతయ్య ఉపదేశాలు అనుసరణీయం

బంగారపేట, మార్చి 25: కాలజ్ఞాని కైవార తాతయ్య ఉపదేశాలు అనుసరణీయమని తహసీల్దార్ రశ్మి అభి ప్రాయపడ్డారు. పట్టణంలో సోమవారం ఏర్పాటైన యోగి నారేయణ యతీంద్ర జయంతిలో పాల్గొని మాట్లాడుతూ కోలారు జిల్లాలో జన్మించిన ఆయన తన కాలజ్ఞానంతో ప్రజలకు ఎన్నో మార్గదర్శకాలు చేశారన్నారు. భూత భవిష్యత్ వర్తమాన కాలాన్ని తెలియచేశారన్నారు. వచ నాల ద్వారా ప్రజలను చైతన్యపరిచారన్నారు. బీఈఓ సుకన్య మాట్లాడుతూ విద్యతోనే సమాజ ప్రగతి సాధ్య మన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, కేఏఎస్ వంటి పోటీ పరీక్షల్లో రాణించి నవసమాజానికి కొత్త భాష్య రాయా లన్నారు. కైవార తాతయ్య తిరుమల శ్రీవారి ఆరా ధకు లని, సమాజ ఉన్నతికోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మార్గం అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు కేవీ సురేశ్, రంగనాథ్, మునిరాజు, బాలసుందర్, సుబ్రమణ్య, జనార్దన, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

17వేలకు పైగా సంధ్యా సురక్షా పింఛన్లు రద్దు

▸▸ ఆదాయం పరిమితి దాటిపోవడమే కారణమంటున్న అధికారులు

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సంధ్యా సురక్షా పథకం క్రింద 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇస్తున్న పింఛను పథకం ఆదాయ పరి మితిని 32వేలకు పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా 17,589 మంది వృద్ధుల పింఛను రద్దయిందని అధికారులు వెల్లడించారు. సంధ్యా సురక్షా పథకాన్ని 2007 జులై 2న ప్రారంభించి ఆర్థిక సమస్యలతో ఉన్న నగరాలు పట్టణాలు, గ్రామీణ ప్రాం తాల్లోని వృద్ధులకు ప్రతినెలా రూ.600 పింఛను అందిస్తున్న సంగతి విదితమే. 2011 జూన్ 2న ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు గ్రామీణ ప్రాంతాలలో రూ.12వేలు, నగర ప్రదేశాల్లో అయితే రూ.17వేలు ఆదాయ పరిమితి విధిం చారు. 2021 ఫిబ్రవరి 10న సామాజిక భద్రతా పథకం సంధ్యాసురక్ష ఆదాయ పరిమితిని 32 వేలకు పెంచారు. తద్వారా మరింత ఎక్కువ మందికి లబ్ధి చేకూరుతోందని అయితే ఇదే సమయంలో కుటుంబ సభ్యుల మొత్తం ఆదా యం అధికంగా ఉన్నకారణంగా సంధ్యాసురక్షా పథకం క్రింద ప్రస్తుతం పింఛ న్లు అందుకుంటున్న 17,589 మందిని అనర్హులుగా ప్రకటించి తొల గించామని అధికారులు నగరంలో సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

చిక్కబళ్లాపుర కాంగ్రెస్‌లో ఐక్యతా రాగం



మాజీ సీఎం వీరప్పమొయిలీతో రక్షా రామయ్య తదితరులు

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): చిక్కబళ్లాపుర టికెట్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన డా. కే సుధాకర్‌కు కేటాయించడంతో ఒక పక్క బీజేపీలో అసంతృప్తి సెగలు ప్రారంభం కాగా కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఐక్యతా రాగం వినిపిస్తోంది. చిక్కబళ్లాపుర కాంగ్రెస్ టికెట్‌ను ఆశిస్తోన్న మాజీ ముఖ్య మంత్రి ఎం.వీరప్పమొయిలీ, యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎస్ రక్షారామయ్య కల్సికట్టుగా దేవనహళ్ళి తాలుకా మాడి తూబగెరె శివారులోని వెంకటేశ్వర జాతర మహోత్సవంలో పాల్గొని కార్యకర్తలను ఆనంద పరవశుల్ని చేసింది. మాజీ సీఎం మొయిలీ స్వయంగా రక్షారామయ్యను వెం కటేశ్వరస్వామి ఆలయంలోకి తీసుకెళ్లడం గమనార్హం. పూజల్లో ఇద్దరు నేతలు కల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ స్థానిక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మరో వైపు చిక్కబళాపురం కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ బెం గళూరులోని కేపీసీసీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ కోవిడ్ సమయంలో రూ.2200 కోట్ల మేరకు ఆరోగ్య కిట్‌ల కుంభకోణానికి పాల్ప డి అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిన సుధాకర్‌కు టికెట్ కేటాయించడం బీజేపీ దిగజారుడు రాజకీయాలను సూచిస్తోందన్నారు. బీజేపీ సీనియర్ నేత బసన గౌడ పాటిల్ యత్నాళ్ సైతం కోవిడ్ సమయంలో రూ 40వేల కోట్ల మేరకు అవినీతి జరిగిందని ఆరోపించిన సంగతిని ఆయన గుర్తుచేశారు. సుధా కర్ అవినీతిలో వాటా దక్కినందునే ఆయనకు పార్టీ పెద్దలు టికెట్ కట్ట బెట్టా రని బీజేపీలో గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. పరువు లేని వారే పరువు నష్టం దావాలు వేస్తుంటారంటూ ఆయన సుధాకర్‌పై చలోక్తి విసిరారు. సుధాకర్ రాకతో కాంగ్రెస్‌కు ఎలాంటి సమస్యా లేదని సమస్య అంటూ ఏమైనా ఉంటే అది బీజేపీలోనేనని ఇప్పటికే యలహంక ఎమ్మెల్యే విశ్వనాద్ బాహా టంగానే సుధాకర్‌పై విమర్శలు గుప్పించిన సంగతిని గుర్తుచేశారు. దమ్ముంటే అవినీతి అక్రమాలపై చర్చకు రావాలని ఆయన బీజేపీ నేతలకు సవాల్ విసిరారు.

మాజీ సీఎం కుమారతో తేజస్వి సూర్య, సుధాకర్ భేటీ



కుమారస్వామికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుధాకర్, కుమారస్వామితో తేజస్వీసూర్య

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని బెంగళూరుకు చేరుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జేడీఎస్ నేత కుమారస్వామిని బీజేపీ ఎంపీలు తేజస్వీ సూర్య, చిక్కబళ్లాపుర అభ్యర్థి డాక్టర్ సుధాకర్‌లు కలిశారు. సోమవారం జేపీనగర్‌లోని కుమారస్వామి ఇంటికి బెంగ ళూరు దక్షిణ ఎంపీ తేజస్వీ సూర్య చేరుకుని ఆరోగ్యం గురించి విచారించారు. జయనగర్ ఎమ్మెల్యే సీకే రామమూర్తి, జేడీఎస్ యువవిభాగం అధ్యక్షులు నిఖిల్‌లు ఉన్నారు. ఇదే సందర్భంగా తేజస్వీ సూర్య మాట్లాడుతూ ఆపరేషన్ తర్వాత కలిసేందుకు వచ్చానని మూడు రోజుల విశ్రాంతి తర్వాత క్రియాశీలకంగా పాల్గొంటానని కుమారస్వామి చెప్పార న్నారు. ఏప్రిల్ 4న నామినేషన్ దాఖలకు వస్తానని హామీ ఇచ్చారని మీ వెంట నేను ఉంటానని భరోసా ఇచ్చారన్నారు. ఎంపీ కరడి సంగణ్ణ పలువురు సహచరులతో వచ్చి కుమారస్వామిని పరామర్శించారు. అనంతరం సంగణ్ణ మీడియాతో మాట్లా డుతూ నాకు టికెట్ తప్పిన విషయం కుమార స్వామికి తెలియదని రాజకీయాలు మాట్లాడేందుకు రాలేదన్నారు. ఒకప్పుడు జేడీఎస్‌లో ఉన్నానని అదే విశ్వాసంతో పలకరించేందుకు వచ్చానన్నారు. ఆ తర్వాత చిక్కబళ్లాపుర బీజేపీ అభ్యర్థి డాక్టర్ సుధాకర్ భేటీ అయ్యారు. చాలా సమయం పాటు చర్చలు జరిపారు. అనంతరం డాక్టర్ సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ- జేడీఎస్ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా అవకాశం సంతోషమ న్నారు. కుమారస్వామితో పలు విషయాలు చర్చించామని, కలిసి పనిచేద్దామని ఆయన సూచించారన్నారు. బీజేపీ-జేడీఎస్‌ల మధ్య పొత్తు కారణంగా కుమారస్వామిని పలువురు పరామర్శిస్తున్నారు.

అగరలో లక్ష్మీవెంకటేశ్వరస్వామి రథోత్సవం



పురవీధులలో రథోత్సవం

బొమ్మనహళ్ళి, మార్చి 25: నియోజక వర్గంలోని అగరలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం కనుల పండువగా జరిగింది. సోమ వారం ఉదయం విశేష పూజల అనంతరం స్వామివార్లను రథంపై కొలువుదీర్చారు. మధ్యా హ్నం ప్రారంభమైన రథోత్సవం పురవీధులలో సాగింది. ఏటా ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా రథోత్సవం నిర్వహించడం ఆన వాయితీగా ఉంది. పలు సాంస్కృ తిక కార్యక్రమాలు కొనసాగాయి. కోలాటం, రంగవల్లులు, కుస్తీ పోటీలు నిర్వహిం చారు.



ఉత్సవర్లకు విశేష అలంకరణ

పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులకోసం పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు అన్నదానం నిర్వహించారు. బొమ్మనహళ్ళి, మారతహళ్ళి, బేగూరు, లక్కసంద్ర తదితర ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు కూడా రథోత్సవంలో పాల్గొన్నారు. కాగా పౌర్ణమిని పురస్కరించుకుని పలు ఆలయాల్లో సోమవారం విశేషపూజలు కొనసాగగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కరువు వైదొలగి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు సెంట్రల్ బీజేపీ అభ్యర్థి సిట్టింగ్ ఎంపీ పీసీ మోహన్ గత రెండు రోజులుగా తన నియోజకవర్గం పరిధి లోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. రామగొండన హళ్ళిలోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవంలో పాల్గొని అనంతరం ఆయన స్థానిక రాజస్థాని సమాజ నేతలతో సమావేశమై వారి సమస్యలను ఆలకిం చారు. హలసూరులోని కాళియమ్మ దేవస్థానంలోనూ ఆయన ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో కొద్దిసేపు గడిపారు. చామరాజపేట గిరిపురంలో గల అరుణాచలేశ్వరర్ దేవస్థానాన్ని దర్శించి పూజలు చేశారు. కాగా మోదీ వన్స్ మోర్ జట్టుతోనూ ఆయన ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు కాటకాల పరిస్థితి పూర్తిగా తొలగిపోయి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపానన్నారు. తాను ఎంపీగా ఐదేళ్ళ అవధిలో అన్ని మతాల, కులాల ప్రజలను సమానంగా చూశానని తన వద్దకు సమస్యలతో ఎవరు వచ్చినా పరి ష్కరిస్తూ అందరికీ అందు బాటులో ఉన్నానన్నారు. తనపై విశ్వాసం ఉంచి మరోసారి టికెట్ కేటాయిం చిన బీజేపి అధిష్ఠానం పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఎంపీ పీసీ మోహన్‌కు సన్మానం

జాతరలోనూ ఓటుహక్కుపై జాగృతి



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈఓ ఆనంద్

చింతామణి, మార్చి 25: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్య పరి చేలా జిల్లా, తాలూకా యంత్రాంగం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రస్తు త జాతరలు, ఉత్సవాలు కొనసాగుతున్న తరుణంలో ప్రజలు గుమిగూడే చోట ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు యంత్రాంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా తాలూకాలోని అంబాజిదుర్గ హోబళి కోటగల్ గ్రామపంచాయతీ పరిధిలోని కే రాగుట్టహళ్ళి మజరా సింగరేపల్లి గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి జాతర సాగుతోంది. తాలూకా స్వీప్ సమితి నేతృత్వంలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా జాగృతి కల్పించే జాథాకు తాలూకా పంచాయతీ కార్యనిర్వహణాధికారి ఎస్ ఆనంద్ సోమవారం పచ్చజెండా చూపారు. అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు, కోటగల్ గ్రామపంచాయతీ పీడీఓ, సిబ్బంది పాల్గొ న్నారు. ఆలయ సమీపాన ఏర్పాటైన కార్యక్రమంలో ప్రజలచే ప్రతిజ్ఞ చేయిం చారు. ఈఓ ఆనంద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైనదనే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఓటు వేయడం ద్వారా సరైన నాయకుడిని ఎన్నుకోవడం ప్రజలబాధ్యత అన్నారు. 80ఏళ్లు పైబడిన వారు ఇంటినుంచే ఓటు వేసే అవకాశం ఉందని ముందుగా నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వందశాతం పోలింగ్‌కు ప్రజలు సహకరించాలన్నారు. కోటగల్ పీడీఓ భాగ్యమ్మ, సిబ్బంది ప్రసాద్, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రాంట్ల కేటాయింపులో అన్యాయం

▸▸ మంత్రి రామలింగారెడ్డి



ప్రసంగిస్తున్న రామలింగారెడ్డి

బొమ్మనహళ్ళి, మార్చి 25: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని, కరువు సాయం, ఇతర గ్రాంట్లను కేటాయించడంలో అన్యాయం చేసిందని మంత్రి రామలింగారెడ్డి ఆరోపించారు. హెచ్‌ఎస్‌ఆర్ లే అవుట్‌లో సోమవారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాలతోనూ బీజేపీ కాలం గడుపుతోందని మండి పడ్డారు. 239 తాలూకాలలో కరువుప్రభావం ఉందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక గ్రాంట్లు కేటాయించాలని కేంద్రానికి పలుమార్లు నివేదికలు ఇచ్చినా స్పందన కరువైందన్నారు. అయితే కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాత్రం ఎలాంటి బకాయిలు లేవనడం విడ్డూరంగా ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాని దేన న్నారు. గ్యారెంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతు న్నారన్నారు. బెంగళూరు దక్షిణ నుంచి సౌమ్యరెడ్డి పోటీ చేస్తున్నారని, ఆమెను తప్పక గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రచార సమితి సభ్యుడు కే వాసుదేవరెడ్డి, ఉమాపతిగౌడ, హెచ్ఎస్ ఆర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కేపీసీసీ సభ్యుడు బాలకృష్ణారెడ్డి, బొమ్మనహళ్ళి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కరగ మహోత్సవం

మహదేవపుర, మార్చి 25: నియోజకవర్గంలోని రామగొండనహళ్ళిలో వెలసిన ద్రౌపదమ్మ ధర్మరాయస్వామి పూల కరగ మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆదివారం అర్ధరాత్రి దాకా కరగ ఊరేగింపు కొనసాగింది. ఉత్సవంలో మాజీ మంత్రి అరవింద లింబావళి, బీజేపీ హోబళి అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, గ్రామ ప్రముఖులు నారాయణస్వామి, ఎల్ రాజేశ్, చన్నసంద్ర చంద్రశేఖర్, వర్తూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



ఊరేగుతున్న కరగధారి ఇలా...

చంద్రబాబుతో టీడీపీ ఫోరం సభ్యుల భేటీ



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బాలాజి రాయల్

బొమ్మనహళ్ళి, మార్చి 25: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కోసం అహర్నిశం శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయు డుకు బెంగళూరు విమా నాశ్రయంలో ఆత్మీయ స్వాగతం లభించింది. హైదరా బాద్ నుంచి కుప్పం వెళ్తున్న వేళ బెంగళూరు హెచ్ఏఎల్ విమానా శ్రయంలో బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు సోమవారం ఆత్మీయంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతించారు. తెలుగుదేశం పార్టీ కోసం గత పదేళ నుంచి బీటీఎఫ్ పనిచేస్తోందని, ఎన్నికల వేళ మరింత క్రియాశీలకంగా ఉండడం అభినందనీయమని చంద్రబాబు ప్రశంసిం చారు. అనంతరం బాలాజి రాయల్ మాట్లాడుతూ ప్రవాసాంధ్రులను చైతన్య పరచడంలో బీటీఎఫ్ ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో తెలుగుదేశం విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చల్లా విశ్వనాథ్ చౌదరి, బెల్లం రమణ చౌదరి, హైటెక్ రమేశ్ తదితరులు ఉన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



పూజల్లో మాజీ మంత్రి సురేశ్‌కుమార్ తదితరులు

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వామి ఆలయంలో సోమ వారం ప్రత్యేకపూజలు జరి పారు. ఫాల్గుణమాస పౌర్ణమి రోజును అయ్యప్ప జన్మ దినంగా కొలిచే సంప్ర దాయం ఉంది. సదస్ అధ్య క్షుడు చేతన్ మార్గదర్శకంలో పూజలు జరిపారు. అష్టాభి షేకం, పుష్పాభిషేకం, శాస్త్రప్రీతి భజన, పంచమేళా, పడిపూజలు నిర్వహించారు. శివపార్వతులతోపాటు పలువురి కల్యాణోత్సవాలను జరిపే సంప్రదాయం ఉన్నట్టు సదస్ అధ్యక్షుడు తెలిపారు. సభ్యులు వెంకటేశ్, లక్ష్మీనరసింహయ్య, సుధాకర్, బాలాజి, మణికంఠ, ఆనంద్, గణేశస్వామిలతోపాటు పలువురు పాల్గొన్నారు. విశేష పూజల్లో మాజీ మంత్రి సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గస్తీ పోలీసులకు తుపాకీ తప్పనిసరి

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): బెంగళూరులో శాంతిభద్రతలను పర్య వేక్షించే హొయ్సల గస్తీ వాహనాలు, పోలీసులపైనా తిరగబడిన సందర్భాలు చోటు చేసుకుంటున్న తరుణంలో తుపాకి తప్పనిసరి చేశారు. నగర వ్యాప్తంగా ఎక్కడ శాంతిభద్రతలతో పాటు అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా నిమిషాల వ్యవధిలోనే హొయ్సల వాహనాలు చేరుకుంటాయి. గొడవలకు కారకులయ్యేవారి వద్ద మారణాయుధాలు ఉంటే ఎదుర్కోవడం కష్టంగా మారుతుంది. నేర ప్రవృత్తి కలిగిన వారు సునాయాసంగా తప్పించుకునేందుకు ఆస్కారం ఉంటుంది. రక్షణకు వెళ్ళిన పోలీసులే గాయపడిన సందర్భాలను దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా అన్ని హొయ్సల వాహనాలకు తుపాకులు తప్పనిసరి చేశారు. హొయ్సల బృం దంలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఏఎస్ఐ లేని పక్షంలో సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి తప్పనిసరి చేశారు. పోలీ సులు ఛాతీభాగంలో కెమెరాను ధరించాలని సూచించారు. రాత్రి వేళల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌లు ధరించాలని 12 బోర్‌పంప్ గన్‌లను వాడాల్సి ఉంటుంది. గస్తీ పో లీసులకు కమాండ్ సెంటర్‌లో శిక్షణలు ఇస్తున్నారు. హొయ్సళ అన్ని గస్తీ వాహ నాలకు ఈ విధానం అమలవుతుందని పోలీసు ఉన్నతాధికారులు ప్రకటించారు.

కరడి సంగణ్ణకు అన్యాయం నిజమే

▸▸ అధిష్ఠానంతో మాట్లాడతా : బొమ్మై

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొప్పళ లోక్‌సభ నియోజకవర్గంలో మారిన సమీకరణల నేపథ్యంలోనే పార్టీ అధిష్ఠానం ఈసారి కరడి సంగణ్ణకు టిక్కెట్ ఇవ్వలేకపోయిందని తాను భావిస్తున్నట్లు మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై పేర్కొన్నారు. కొప్పళ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నేతలు సోమవారం బొమ్మైను బెంగళూరు నివాసంలో భేటీ అయ్యారు. కరడి సంగణ్ణకు ఈసారి టిక్కెట్‌ను నిరాకరించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. నరేంద్రమోదీని మరోసారి ప్రధానిగా చూసేందుకు అధిష్ఠానం తీర్మానాన్ని అందరూ మనస్ఫూర్తిగా అంగీకరించి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి బొమ్మై సూచించారు. కరడి సంగణ్ణకు అన్యాయం జరిగిన మాట నిజమేనని ఈ విషయాన్ని అధిష్ఠానం పెద్దల దృష్టికి తీసుకెళతానని, భవిష్యత్తులో ఆయన సేవ లను తప్పకుండా వినియోగించుకుంటామని కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం బొమ్మై మీడియాతో మాట్లాడుతూ కొప్పళ సిట్టింగ్ ఎంపీ కరడి సంగణ్ణ శాంతించారని, అసంతృప్తి వీడారని తెలిపారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే గాలి జనార్ధనరెడ్డి తిరిగి బీజేపీలో చేరడాన్ని స్వాగతించారు. ఆయన రాకవల్ల కల్యాణ కర్ణాటక ప్రాంతంలోని పలు నియోజకవర్గాలలో బీజేపీకి ఏనుగంత బలం వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలోని అన్ని లోకసభా నియోజకవర్గాలను బీజేపీ క్లీన్ స్వీప్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలం రోజు రోజుకు పెరిగిపోతోందన్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపో నున్నాయని ఆయన జోస్యం చెప్పారు.

కేంద్రం దిగి వచ్చినా...
సుధాకర్ విజయం అసాధ్యం

▸▸ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ సవాల్

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో అధికారంలో ఉండే బీజేపీ దిగివచ్చినా చిక్కబళ్ళాపుర నుంచి డాక్టర్ సుధాకర్ లోక్‌సభ ఎన్నికల్లో గెలవలేరని కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ సవాల్ చేశారు. బెంగళూరు కేపీసీసీ కార్యాల యంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ ఆదివారం విడుదల చేసిన జాబితా చూసి ప్రజాప్రభుత్వం పతనం దిశగా వెళుతోందని అనిపిం చిందన్నారు. కొవిడ్ కాలంలో ఏకంగా 2,200 కోట్ల రూపాయల అవినీతి చోటు చేసుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించిందన్నారు. అయితే బీజేపీ నేత, ఎమ్మెల్యే యత్నాళ్ తమ ప్రభుత్వంలో రూ.40వేల కోట్ల అవినీతి జరిగిందని మండి పడ్డారన్నారు. అ టువంటి అవినీతిపరులకు బీజేపీ టికెట్ ఇవ్వడాన్ని ఏమని అర్థం చేసుకో వాలన్నారు. సుధాకర్ ఓటమి కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. బీజేపీ ఎమ్మెల్యే ఎస్ఆర్ విశ్వనాథ్ ఏ ఆరోపణలు చేశారో వాటన్నింటినీ ప్రచారం చేస్తామ న్నారు. మెడికల్ కళాశాలలు, క్రషర్‌లలో కిక్‌బ్యాక్‌లను బహిరంగం చేస్తానన్నారు. గతంలో నాపై 22 కేసులు వేసి జైలుకు పంపారని, బెయిల్ లభించకుండా కుట్ర పన్నార న్నారు. అన్నింటికీ సమాధానాలు భవిష్యత్తులో తెలుస్తాయన్నారు.

మురికివాడల సమస్యల పరిష్కారానికి కృషి



సన్మానం అందుకుంటున్న వెంకటేష్

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక మురికి వాడల నిర్మూలనా మండలి సభ్యుడిగా నియమితులైన సిఎం వెంకటేష్‌ను మాదిగ దండోరా నేతలు ఆదివారం ఘనంగా సన్మా నించారు. మాదిగ దండోరా, మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాట జనజాగృతి సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎంసి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సి.దాస్, పదాధికారులు డేవిడ్, రంగణ్ణ, ప్రసాద్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ బెంగళూరు నగరంలోని మురికివాడలలో నివసించే ప్రజలకు కనీస మౌలిక సదుపాయలను కల్పించివారి బతుకులను తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం



ఈత కొమ్మలు, కొబ్బరి మట్టలతో భక్తిపాటలతో క్రైస్తవులు

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పాపుల రక్షణ కోసం ఏసుప్రభువు శిలువనెక్కిన గుడ్‌ఫ్రైడ్‌కు ముందుగా వచ్చే మట్టల ఆదివారాన్ని నగరవ్యాప్తంగా తెలుగు చర్చిలలో క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిలను ఈత కొమ్మలు, కొబ్బరి మట్టలతోనూ అందంగా అలంకరించారు. ఈత కొమ్మలు చేబూని భక్తి పాటలను పాడుకుంటూ ర్యాలీలు నిర్వహించారు. మిజ్పా తెలుగు చర్చిలో జరిగిన వేడుకకు పాస్టర్ రెవరెండ్ బెరెకా అండీ సారథ్యం వహిం చారు. దేవుని మహిమ పరచడానికి ప్రతి క్రైస్తవుడు పరిశుద్ధ జీవనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు కెప్టెన్ జాన్, ఎంఆర్ చెన్నయ్య, పాస్టర్ జీవరత్నం, విజయ్‌రాజ్, శ్రీరామ్, బాబు తదితరులు పాల్గొన్నారు.